## చిన్నారి వాసంతిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి :సీపీఐ జిల్లా నాయకులు డిమాండ్




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 10–నంద్యాల జిల్లా నందికొట్కూరు తాలూకా పగడాల మండలం ముచ్చుమర్రి గ్రామానికి చెందిన 8 సంవత్సరాల చిన్నారి వాసంతిని ఈనెల 7వ తేదీ అదే గ్రామానికి చెందిన నలుగురు ఊరి చివర కాలవ వద్దకు తీసుకుపోయి అత్యాచారం చేసి ఆ విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు చెపుతారని అనుమానంతో వాసంతిని హత్య చేసి నీటి కాలువలో వేయడం దుర్మార్గమని ఇలాంటి దుర్మార్గులని మైనర్ బాలురని కాలం వెళ్లబుచ్చకుండా కఠినంగా చట్టపరమైన చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్.బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో పోలీసు అధికారులను డిమాండ్ చేశారు.

## రిజర్వ్ ఫారెస్ట్ లోకి అనుమతించవద్దు: జిల్లా కలెక్టర్ జి రాజకుమారి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 10–మహానంది పరిసర ప్రాంతాలలో చిరుత సంచరిస్తున్న నేపథ్యంలో రిజర్వ్ ఫారెస్ట్ లోకి ప్రజలెవరూ వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వీడియో వాయిస్ ద్వారా మాట్లాడుతూ మహానంది అటవీ పరిసర ప్రాంతాలలో చిరుత సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలు బహిర్భూమికని లేదా వెదురు కర్రల సేకరణకని నిషేధిత అటవీ ప్రాంతంలో సంచరించి ప్రమాదాలకు గురి కావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం గిరిజన యువకుడిపై చిరుత లేదా ఇతర జంతువు దాడి చేసిందా అన్న విషయంపై ఫారెస్ట్ అధికారులు వెల్లడించాల్సి ఉందన్నారు. ఈ సంఘటనను దృష్టిలో ఉంచుకొని ప్రజలెవరూ అటవీ ప్రాంతంలోనికి వెళ్ళవద్దన్నారు. ఇందుకు సంబంధించి ఫారెస్ట్, రెవెన్యూ, పంచాయతీ, ఎండోమెంట్ అధికారులతో కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేశామని... ఇందులో గ్రామ పెద్దలను కూడా భాగస్వాములను చేసి గ్రామసభ నిర్వహించి అందరి సమక్షంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై నిర్ధారిస్తారన్నారు. జిల్లాలో 32 శాతం అడవులు ఉన్నాయని ఇందులో భాగంగానే టైగర్ రిజర్వ్ జోన్ ఉన్నందున పులులు, వన్యప్రాణుల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ఒకవైపు ఉందని. పులుల సంరక్షణకు అటవీ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఎలాంటి పరిస్థితుల్లో కూడా ప్రజలెవరు రిజర్వ్ అటవీ ప్రాంతంలోకి ఎవరూ వెళ్ళవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి : కాంగ్రెస్ నాయకులు



కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే 18 సం. – 59 సం. మధ్య ఉన్న ప్రతి మహిళ అకౌంట్ లో ప్రతి నెల 1500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారనీ దానిని అమలు చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయాలని, జరిగిందనీ కాబట్టి ముఖ్యమంత్రి గారు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ముస్లింలకు దుల్ హన్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఈ లాజరస్, కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంత రత్నం మాదిగ, సిటీ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, జిల్లా కార్యదర్శులు అబ్దుల్ హై, బి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## విత్తన శుద్ధి కేంద్రాల పై తనిఖీలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జూలై 10– వ్యవసాయశాఖ, విజిలెన్సు అధికారులు విత్తన శుద్ధి కేంద్రాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విత్తనాలు. సరకు నిల్వ రిజి స్టర్లు, డెలివరీ చలానాలు, బిల్లు పుస్తకాలను పరిశీలించారు. డీడిఏ సుబ్రహ్మణ్యశ్వర రావు,ఆధ్వర్యంలో మహాలక్ష్మి. ఆగ్రో సీడ్స్,నీలకంటేశ్వరసీడ్ కార్పొరేషన్,లిటిల్ కృష్ణప్రాసెస్సింగ్ ప్లాంట్ మరియుబబ్బూరి ఆగ్రో సీడ్స్, జైదీప్ సీడ్స్రెండవ టీం సహాయ వ్యవసాయసంచాలకులు శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వేంకటేశ్వర సీడ్ప్రోసెసింగ్ ప్లాంట్, నాగ అగ్రిటెక్,ధన లక్ష్మి ఆగ్రిటెక్, హరిహర ఆగ్రోఏజెన్సీస్,మంజీర సీడ్స్ విత్తనశుద్ధి కేంద్రాలలో తనిఖీ చేసిసరైన ధ్రువ పత్రాలు లేనందున 29,44,000 విలువ చేసే విత్తనం పై అమ్మకపునిలుపుదల చేయడం జరిగిందని తెలిపారు .తనిఖీలో సహాయ వ్యవసాయ సంచాలకులు నంద్యాల రాజశేఖర్ , విజిలెన్స్ అధికారులు సునీల్ కుమార్, సిద్దయ్య ,మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నవోదయ కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి....ఎస్ఎఫ్ఐ, ఐసా



ఎమ్మిగనూరు జూలై 10 విభారె న్యూస్..పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న నవోదయ కోచింగ్ సెంటర్లపై మండల విద్యాశాఖ అధికారి అంజనేయు ఎలు కి విద్యార్థి సంఘాల నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి విజయ్ కుమార్, ఐసా జిల్లా సహాయ కార్యదర్శి రాజు మాట్లాడుతూ ఎమ్మిగనూరులో పట్టణంలో ఉన్నటువంటి నవోదయ కోచింగ్ సెంటర్లకు ప్రభుత్వ అనుమతులు లేకుండా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ కనీస సౌకర్యాలు కల్పించకుండా రేకుల షెడ్లలో కోచింగ్ సెంటర్ నిర్వహిస్తూ కోచింగ్ సెంటర్లో హాస్టల్ ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు నాసిరకమైన భోజనం పెడుతూ అక్రమార్గమే ధ్యేయంగా విద్యార్థులను మోసం చేస్తూ కోచింగ్ దార్ల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు అలాగే ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ విక్టరీ కోచింగ్ సెంటర్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి 60000 నుండి 70000 వరకు ఫీజులు వసూలు? కాజా భాషా పై శాఖపరమైన చర్యలు తీసుకొని ఇటువంటి కోచింగ్సెంటర్లయాజమాన్యం పైవిజిలెన్స్దాడుల ,నిర్వహించి అనుమతులు లేని కోచింగ్ సెంటర్లు వెంటనే సీజ్ చేయాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రమోద్ సుభాన్ఐసా నాయకులు రాజు చిన్న తదితరులు పాల్గొన్నారు.....

## స్కీం వర్కర్లకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి :-సిఐటియు




విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:–కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని,స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం,మండల అధ్యక్ష, కార్యదర్శులు పి. రామాంజనేయులు,ఏవి. భాస్కర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు నక్కి శ్రీకాంత్ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.జూలై 10 కోరికల దినం సందర్భంగా సిఐటియు అఖిల భారత కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయం నుండి రైల్వే గేట్లు,పాత బస్టాండ్ మీదుగా ఎమ్మార్వో కార్యాలయం చేరుకొని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కోరికలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ ఎమ్మార్వో సునీల్ కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి కార్మికులు పోరాడి ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం కాలరాసి యాజమాన్యాలకు ప్రయోజనాలు చేకూర్చే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని వీటిని వెంటనే రద్దు చేయాలని,అదేవిధంగా ప్రమాదానికి కారణమైన డ్రైవర్ కు 7 సంవత్సరాల జైలు శిక్ష, 10 లక్షల జరిమానా,ఒకవేళ ప్రమాదం జరిగిన ప్రాంతం నుండి డ్రైవర్ పారిపోతే 10 సంవత్సరాల జైలు శిక్ష,పది లక్షల జరిమాణాలు విధిస్తూ తెచ్చిన డ్రైవర్ల మెడకు ఉరితాడు లాంటి న్యాయ సంహిత చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ,జాతీయ నగదు బదిలీకరణ పథకాలను ఆపాలని,అంగన్వాడి,ఆశ, మధ్యాహ్నం భోజన పథకం, నేషనల్ హెల్త్ మిషన్,సమగ్ర శిక్ష,వెలుగు,మెప్మా,ఉపాధి హామీ,ఆయుష్,ప్రకృతి వ్యవసాయం,108,104 తదితర ప్రభుత్వ పథకాలలో పనిచేసే కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని,కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను తిరిగి ప్రారంభించాలని,మున్సిపల్, గ్రామ పంచాయతీ, స్వచ్ఛభారత్ తదితర కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్,పార్ట్ టైం తదితర కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,ట్రాన్స్పోర్ట్ తదితర అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,నూతన పెన్షన్ స్కీమును రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పై డిమాండ్స్ అన్నీ కూడా ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి,టిడిపి ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలేనని,గత ప్రభుత్వం సమ్మెల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలకు కూడా వెంటనే జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు బి,నాగన్న, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాళు ,,సులోచన,రహమద్బి,సుమలత మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆదినారాయణ, మద్దిలేటి,వివోఏ యూనియన్ నాయకులు గుండాలయ్య,లక్ష్మణ్,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు,మద్దయ్య, మహేష్,శేఖర్,తిమ్మయ్య, నాగేశ్వరరావు,బాబు,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కుల్లాయప్ప,చిన్న మల్కాపురం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రామాంజనేయులు,వరలక్ష్మి ఖాసిం వలి,ప్రకృతి వ్యవసాయం యూనియన్ నాయకులు పరమేష్ నాయుడు,ప్రైవేట్ స్కూల్ బస్ యూనియన్ నాయకులు కాశీము,కంబగిరి,ఆర్టీసీ హయర్ బస్సు యూనియన్ నాయకులు సుబ్బయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ కార్యాలయం నందు మరుగుదొడ్లు నిర్మించి త్రాగునీటి సౌకర్యం కల్పించాలి...



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:–పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం పరిధిలోకి డోను ప్యాపిలి బేతంచర్ల మండలాలలో పని చేస్తున్నటువంటి 288 మంది అంగన్వాడి టీచర్లు ఆయాలు పనిచేస్తున్నారని అంతేకాక దాదాపు 15 మంది సూపర్వైజర్లు మరియు కార్యాలయం సిబ్బంది తోపాటు అనునిత్యం ప్రజలు వివిధ పనులపై కార్యాలయంకు వస్తు వస్తూ వెళ్తుంటారు ఈ కార్యాలయ పరిధిలో అందరూ మహిళలే కానీ కార్యాలయం ఆవరణంలో మరుగుదొడ్లు త్రాగునీటి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే మరుగుదొడ్లు నూతనంగా నిర్మించి తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నక్కిశ్రీకాంత్,టి.శివరాం అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు సులోచన,రామత్ బీ, సుమలత, మంజుల తో కూడిన బృందం బుధవారం స్థానిక ఎమ్మెల్యే గౌరవనీయులు జయ సూర్య ప్రకాష్ రెడ్డి కి వినతి పత్రం అందించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని పిల్లలు గర్భవతులు బాలింతల బాగోగులు చూసుకుంటూ పౌష్టికాహారం అందించి ఆరోగ్యాన్ని కాపాడుతున్న అంగన్వాడి టీచర్లు ఆయాల పరిస్థితి దయనీయంగా మారిందని మరుగుదొడ్లు లేకపోవడంతో ఐసిడిఎస్ కార్యాలయం కు రావాలంటేనే అంగన్వాడి టీచర్లు ఆయాలు భయపడే పరిస్థితులు దాపరించాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు గతంలో ఉన్న అరకొర మరుగుదొడ్లను నూతనంగా నిర్మించిన మున్సిపల్ అధికారులు తొలగించడం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు మరుగుదొడ్లు లేకపోవడం తో మహిళల ఇబ్బందులను పట్టించుకునే నాధుడే కరువయ్యారని వారు అన్నారు మహిళలు పనిచేస్తున్న ఒక కార్యాలయ పరిధిలో మరుగుదొడ్లు లేని దుస్థితి గల ఈ దేశంలో ఏదైనా ఉందా అంటే అది డోన్ ఐసిడిఎస్ కార్యాలయమేనని వారు తెలిపారు ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా ఉంటూ అనునిత్యం ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని అందిస్తూ చూసుకుంటున్న అంగన్వాడి టీచర్లక, ఆయాలకు రోజు వారి కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఉండవలసిన కనీస సౌకర్యాలు మరుగుదొడ్లు తాగునీరు నేటి సమాజంలో కూడా లేవంటే చాలా దౌర్భాగ్యమని వారు దుయ్యబట్టారు ఇప్పటికైనా మహిళల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే ఐసిడిఎస్ సిబ్బందికి మరుగుదొడ్లు నూతనంగా నిర్మించాలని తాగునీటి సౌకర్యార్థం నీటి ప్లాంటును ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు సిఐటియు వినతి పత్రానికి స్పందించిన ఎమ్మెల్యే చరవాణి ద్వారా మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడుతూ తక్షణమే నెల రోజుల లోపల మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని తాగునీటి సౌకర్యం కల్పించాలని రెండు రోజుల లోపల మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జె.అశోక్,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు లక్ష్మేశ్వరి, సుభద్ర,యశోద, శ్రీలక్ష్మి,రామలక్ష్మి, అనసూయ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## హజ్ యాత్రికులకు ఘన స్వాగతం పలికిన మంత్రి ఫరూక్



నంద్యాల :10-07-2024,హజ్ యాత్రను ముగించుకొని ఆంధ్రప్రదేశ్ కు తిరిగి వచ్చిన హజ్ యాత్రికులను గన్నవరం ఎయిర్పోర్ట్ నందు వారికి ఘన స్వాగతం పలికిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ హాజయాత్రికులకు ఎటువంటి కష్టం రాకుండా ఎటువంటి ఆటంకాలు రాకుండా వారికి కావాల్సిన సౌకర్యాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారుఈరోజు హజ్ యాత్రను ముగించుకొని విజయవంతంగా తిరిగి వచ్చిన హజ్ యాత్రికులకు మంత్రివర్యులు ఫరూక్ ఘనంగా వారికిస్వాగతంపలికారుఈసందర్భంగాహజ్ యాత్రికులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని వారికి మా హజ్ యాత్రికుల కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ , మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ హర్షవర్ధన్ ఐఏఎస్ , మౌలానా ముస్తాక్, రాష్ట్రప్రధన కార్యదర్శి ఎండి ఫతుల్లా , ముస్లిం మత పెద్దలు మౌలానా హుస్సేన్, ముఫ్తీ ఫారూఖ్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రఫీ తదితరులు పాల్గొన్నారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190